# జిహెచ్ఎంసిలోకి కంటోన్మెంట్ బోర్డు..!

**కంటోన్మెంట్,జనవరి 5 ప్రభాతవార్త:**
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్ఎంసిలో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం అంఫీకారం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, రక్షణ శాఖ మంత్రిత్వ శాఖకు లేఖలు కూడా పంపించారు. కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్ఎంసిలో విలీనం చేసేందుకు 8 మంది ససభ్యులతో ఐలేవల్ కమిటీని ఏర్పాటు చేశారు. నెల రోజుల్లో ఈ కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నది. జిహెచ్ఎంసిలో విలీనం చేస్తే కంటోన్మెంట్ బోర్డు మరింత అభివృద్ధి చెందే అవకాశాలున్నాయని కంటోన్మెంట్ బోర్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**దేశంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అతి పెద్ధది. . .**

నిజాం హయాంలో 13 మొఘలాయి గ్రామాలను నాటి బ్రిటిషర్లకు అప్పగించగా ఈ ప్రాంతంలోనే సికింద్రాబాద్‌కంటోన్మెంట్ ఏర్పాటు అయింది. వాటిలో కొన్ని ప్రాంతాలు బల్ధియాలో విలీనం అయ్యావి. 10 వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కంటోన్మెంట్ 6 వేల ఎకరాలు ఆర్మీ స్థావరాలు, శిక్షణ కేంద్రాలు, క్వార్టర్లు, ఇతరాత్ర కార్యాలయాలు విస్తరించి ఉన్నాయి. దాదాపు 1000 ఎకరాల నస్థలంలో కేం ద్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంది. ప్రస్తుతం 2800 ఎకరాల్లో 400కు పైగా కాలనీలు 50కి పైగా బస్తీల్లో సివిలియన్ ప్రాంతాలు ఉన్నాయి. కంటోన్మెంట్ ప్రాంతంలో దాదాపు 4 లక్షల జనాభా ఉంది. దేశ వ్యాప్తంగా 62 కంటోన్మెంట్‌లు, 37 డిఫెన్స్ ఎస్టేట్ సర్కిల్‌లు ఉన్నాయి. 1757లో ఫ్లాసీ యుద్ధం గెలుపుతో పాలనకు తెరలేపింది. అందులో భాగంగా 1765లో బ్యారక్‌పూర్‌లో తొలి కంటోన్మెంట్‌గా అవతరించింది. దాంతో దేశంలో 100కు పైగాకంటోన్మెంట్‌లు ఏర్పాటు అయా య్యి. స్వాతంత్ర్యం అనంతరం భారత మిలటరీ అధీనంలోకి వచ్చిన కంటోన్మెంట్ పాలనకు ప్రత్యేక వ్యవస్త ఏర్పాటు అయింది. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా 62 కంటోన్మెంట్ బోర్డులు ఉన్నాయి. దేశంలోని అతి పెద్దది భూమివినియోగం వివాదాల పరంగా ససికింద్రాబాద్ కంటోన్మెంట్‌తోనే విలీన ప్రక్రియను ప్రారంభించాలని గతంలోనే నిర్ణయించినట్లు తెలిసింది. దేశంలో ఏ కంటోన్మెంట్‌లో లేని విధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 2800 ఎకరాలు బి -2 స్థలం ఉంది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని వివిధ రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో 2006 కంటోన్మెంట్ చట్టంలో మార్పులు చేసస్తూ 2020లో నూతన బిల్లును రూపొందించారు. 2 సంవత్సరాల నుంచి పార్లమెంట్ సమావేశాల్లో ఏజెండాల్లో ఉన్నప్పటికి ఆమోదానికి నోచుకోవడం లేదు. కంటోన్మెంట్‌లను స్థానిక మున్సిపాల్టీల్లో విలీనం చేయాలని ప్రక్రియ కొనసాగుతున్నప్పట్టికి పలు రాష్ట్రాలు తమ పరిధిలో లేవని తప్పించుకున్నారు. అయితే తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసిలో విలీనానికి ఆమోదం తెలిపి రక్షణ శాఖ మంత్రిత్వ శాఖకు లేఖ పంపింది. దీంతో మంత్రి కేటిఆర్ కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని ట్విట్టర్ వేధికగా డిమాండ్ చేశారు. కేటిఆర్ ట్విట్టర్‌తో విలీనం అంశం చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో మర్జి చేసేందుకు కమిటీని ఏర్పాటు చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# హైదరాబాద్ వార్త

## మంత్రి తలసాని కుమారుడి అయ్యప్పస్వామి పూజకు డీజిపి

### -స్వయంగా హారతి ఇచ్చిన అంజనీకుమార్

**హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త**

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కుమారుడు సాయికిరణ్‌యాదవ్ అయ్యప్పస్వామి పూజకు డీజిపి అంజనీకుమార్ హాజరయ్యారు. గురువారం తన నివాసంలో తలసాని సాయికిరణ్‌యాదవ్ అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర డీజిపి హాజరై స్వయంగా హారతి ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఇతర కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజిపి అంజనీకుమార్‌ను మంత్రి శాలువతో సత్కరించారు.



అయ్యప్పస్వామికి హారతి ఇస్తున్న డీజిపి అంజనీకుమార్, చిత్రంలో మంత్రి తలసాని తదితరులు

# ఫోన్ ఎడిక్షన్‌తో భావప్రకటన నైపుణ్యాన్ని కోల్పోతున్న యువత

- ముఖాముఖి మాట్లాడేందుకు తడబాటు
- వాట్సాప్ మెసేజ్‌లు, చాటింగ్‌లే
- కమ్యూనికేషన్స్‌గా మారుతున్న వైనం
- నగరంలో తీవ్రమవుతున్న 'షైనెస్' (బిడియం) సమస్య

**హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త**

"పద్దెనిమిదేళ్ల వయసు, బీటెక్ చదువు తోంది. కానీ నోరు తెరిచి తండ్రితో నాలుగు మాటలు మాట్లాడలేదు. ఇంటికి చుట్టాలొచ్చినా పకలరిం చదు. తన లోకం తనది. అలాగని చదువులో ఏ మాత్రం వెనుకబడ కుండా బాగానే చదువుతోంది. తనకు కావాలసినవన్నీ తండ్రికి వాట్సాప్‌లో మెసేజ్ చేస్తుంది. ఈ ధోరణి చూస్తోంటే ఆందోళనగా ఉంది"..నగరానిక చెందిన ఒక ప్రముఖ మానసిక వైద్యనిపుణుడి వద్ద వారం రోజుల క్రితం హిమాయత్‌నగర్‌కు చెందిన ఒక తల్లి తన కూతురు ప్రవర్తన పట్ల వ్యక్తం చేసిన ఆవేదన ఇది.

'ఇంటికి వచ్చిన అతిథులను బాగున్నారా అని కూడా పలకరించకపోతే ఎలా'..అని ఆ తల్లి ఆవేదన. ఇది ఆ ఒక్క తల్లి ఆందోళనే కాదు. చాలా మంది తమ పిల్లల తీరు పట్ల ఇదే తరహా ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు రోజు రోజుకు ఇలాంటి మానసిక సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మానసిక వైద్యుల పరిభాషలో చెప్పే 'షైనెస్' (బిడియం) సమస్యల ఇటీవల కాలంలో పెరుగుతోంది. చాలా మంది పిల్లలు చదువుల్లో ర్యాంకులకు ర్యాంకులు సాధించినప్పటికీ భావ ప్రకటన నైపుణ్యాన్ని పలకరింపులు కూడా ఈ తరం పిల్లలకు తెలియకుండా పోతోందని మానసిక వైద్యనిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ చదువులు, వర్క్‌ఫం హోమ్‌లతో ఇరవై నాలుగ్గంటలు మొబైల్ ఫోన్‌కు అతుక్కుపోవడమేనని స్పష్టం చేస్తున్నారు.

**చాటింగ్ తారకమంత్రం..**

సాధారణంగా పిల్లలు గలగలా మాట్లాడుతూ ఇల్లంతా సందడి చేస్తుంటే ఇంటిల్లిపాది ఎంతో సంతోషంగా ఉన్నట్లు లెక్క. స్కూల్, కాలేజీల్లోనూ పిల్లల సందడి ఎంతో సృజనాత్మకంగా ఉంటుంది. పిల్లల అల్లరి కూడా ముచ్చటగా ఉంటుంది. కానీ ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్‌కు అడిక్ట్ కావడం వల్ల చాలా మంది పిల్ల ల ం



షైనస్‌కు గురవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఎదుటి వ్యక్తి ము ఖం లోకి చూసి స్పష్టంగా మాట్లాడ లేకపోవడమే ఈ షైనస్ లక్షణం. తమ కు ఏం కావాలన్నా, తాము ఎదుటి వారిని ఏదైనా అడగాలనుకున్నా వాట్సప్‌లో మెసేజ్ పోస్టు చేయడం అలవాటుగా మారింది. ఫేస్‌బుక్, వాట్సప్, ఇతరత్రా సోషల్ మీడియాలో బంధువులకు, స్నేహితులకు ఎంతో ఘనంగా పుట్టిన రోజు వేడుకలను పోస్టు చేస్తారు. కానీ సదరు వ్యక్తులు తారసపడినప్పుడు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు చెప్పలేకపోతున్నారు అంటూ విస్మయం వ్యక్తం చేశారు. ఇలాంటి పిల్లలు అఖరికి తల్లి దండ్రులతోనూ స్పష్టంగా మాట్లాడలేకపోతున్నట్లు పేర్కొన్నారు. టీనేజ్ యూత్‌లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. అన్నింటికీ ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ తారకమంత్రంగా భావించడమే ఇందుకు కారణం. భావప్రకటనా అలవర్చుకోకపోవడం వల్ల, ఎదుటి వారి కళ్లల్లోకి సూటిగా చూస్తూ స్పష్టంగా మాట్లాడలేకపోతున్నారు. దీంతో ఇలాంటి పిల్లలు బంధుమిత్రులు, ఇరుగుపొరుగు వారి మధ్య సరైన వ్యక్తత్వం లేని వారుగా చులకనకు గురవుతున్నారు. ఎవరితో ఏం మాట్లాడాలో తెలియకపోవడమే వారు ఎదుర్కొంటున్న అసలు సమస్య. 12 ఏళ్ల నుంచి 25 ఏళ్లలోపు వారిలో ఈ సమస్య తీవ్రంగా ఉంది.

**'సున్నితం'గా పెంచేస్తున్నారు..**

పేరెంటింగ్‌లోని లోపాలు కూడా ఈ సమస్యకు కారణంగా మారుతున్నాయి. అమ్మాయిలు సున్నితంగా, ఒద్దికగా ఉండాలనే భావన, గలగలా మాట్లాడకుండా బిడియపడుతూ మాట్లాడాలని తల్లిదండ్రులు పదే పదే చెప్పడం వల్ల కూడా చాలా మంది భావప్రకటన నైపుణ్యాన్ని కోల్పోతున్నారు. మర్యాదపూర్వకంగా మాట్లాడలేకపోవడమే కాదు, జీవితంలో ఏ చిన్న సమస్య వచ్చినా ఎదుర్కోలేక విలవిలలాడిపోతున్నట్లు సైకాలజిస్టులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి విషయానికి పిల్లలు తమపైనే ఆధారపడేలా పెంచడం కూడా మరో ప్రధాన లోపం. అమ్మాయిల్లోనే కాదు. అబ్బాయిల్లోనూ ఇది ప్రబలంగానే ఉంది. ఇలాంటి వారు స్వేచ్ఛంగా తమ అభిప్రాయాలను వెల్లడించలేకపోతున్నారు. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియాకు బాగా అలవాటుపడడం వల్లనే అభిప్రాయాలను, ఆలోచనలను, తమ భావాలను ప్రకటించలేకపోతున్నారనే లోపాన్ని మొదట గుర్తిస్తే పరిష్కారం తేలిగ్గా లభిసుందని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు. భావప్రకటన నైపుణ్యాన్ని పెంచుకొనేందుకు మంచి లిటరేచర్ చదవాలని, మంచి సినిమాలు, సాహిత్యం, స్నేహితులతో మాట్లాడడం ఇందుకు దోహదం చేస్తాయని అంటున్నారు.

# తెలుగు రాష్ట్రాలకు గుడ్ న్యూస్

### -వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెలలోనే అందుబాటులోకి..
### -ప్రధాని నరేంద్రమోది చేతుల మీదుగా ప్రారంభం కానుంది
### -ఇప్పటికే రైలు నిర్వహణపై సిబ్బందికి శిక్షణ



వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్

**తార్నాక, జనవరి 15 ప్రభాతవార్త:**
సికింద్రాబాద్ టు విజయవాడ మధ్య వందే భారత్ రైలు త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఇండియన్ రైల్వేకు ప్రత్యేక ఆకర్షనగా మారిన వందే భారత్ రైలు ఈ నెలలోనే పట్టాలెక్కే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇందుకు సంభందించి ఇప్పటికే ఏర్పాట్లను శరవేగంగా చేపడుతున్నారు. ఈ రైలు రాకతో ప్రయాణ సమయం తగ్గనుంది. ప్రయాణికుల రద్దీ భారీగా ఉండే సికింద్రాబాద్.. విజయవాడ మధ్య ఇది మొదటగా పరుగుపెట్టనుంది. ఇంకా రూటుపైనా తుది నిర్ణయం తీసు కోవాల్సి వుందని సమాచారం. అధికారికంగా రూటు ప్రకటించకపోయినా సికింద్రాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు త్వరలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ వస్తోందని అధికారులు పేర్కొంటున్నారు. వందేభారత్ గంటకు 160 కి.మీ వేగంతో పరుగు పరుగుపెట్టగలిగే సామర్థ్యం ఉంది. కానీ సికింద్రాబాద్.. విజయవాడ మధ్య అది 130 కి.మీ వేగంతో ప్రయాణించనుంది. ఇప్పటికే సికింద్రాబాద్... కాజీపేట్ మధ్య ట్రాక్ సామర్థ్యాన్ని గంటకు 110కి.మీ నుంచి 130 కి.మీ వేగాన్ని పెంచారు.
రోజుకు 25వేల మందికి పైగా ప్రయాణికులు సికింద్రాబాద్..విజయవాడ మధ్య రాకపోకలలు సాగిసున్నప్పటికి ఈ రెండు నగరాల మధ్య ప్రయాణికులు డిమాండ్ భాగానే ఉంది. దీంతో తుక్కువ సమయం అనగా నాలుగు గంటల్లోపే రెండు రాజధానుల మధ్య రాకపోకలు సాగించేందుకు వీలుగా వందే భారత్‌కు ప్రవేశపెడుతున్నారు. ఇదిలా ఉండగా సికింద్రాబాద్ మీది నుంచి ఖాజీపేట్ మీదుగా విజయవాడ మార్గాన్ని హైడెన్సిటీ నెట్ వర్క్ పరిధిలోకి తీసుకు వచ్చారు. 130కి.మీ కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించేందుకు వీలుగా ట్రాక్ సామర్థ్యాన్ని పెంచారు. ప్రధాన మంత్రి నరేంద్రమోది చేతుల మీదుగా ఈ రైలు ప్రారంభోత్సవం చేయనున్నారు. దీంతో పాటు మరికొన్న రైల్వే అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఇందుకోసం ప్రధాని నరేంద్రమోది రాష్ట్రానికి రానున్నట్లు తెలుస్తోంది.

**దక్షిణ మధ్యరైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా ఉదయ్ కుమార్‌రెడ్డి**

**తార్నాక, జనవరి 5 ప్రభాతవార్త:** దక్షిణ మధ్యరైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా పి.ఉదయ్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. ఉదయ్‌కుమార్‌రెడ్డిగ 1986 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ రైల్వేస్ సర్వీస్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ (ఐఆర్ఎస్ఎంఈ)విభాగానికి చెందినవారు. ఉదయ్‌కుమార్ రెడ్డి ప్రస్తుతం అదన పు జీఎంగా విధులు చేపేట్టేముందు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 1983లో జమాల్‌పూర్‌లో స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్‌గా ఇండియన్ రైల్వేస్‌లో ఉద్యోగంలో చేశారు. భారతీయ రైల్వేలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించారు. ఖరగ్‌పూర్‌లో అసిస్టెంట్ డివిజన్ మెకానికల్ ఇంజనీర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ఆరంభించారు. చైర్మన్ రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు,బెంగుళూరు, లాలాగూడ చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్‌గా, సదరన్ రైల్వే డిఆర్ఎంగా, సదరన్ రైల్వే చీఫ్ వర్క్‌షాప్ ఇంజనీర్, సదరన్ రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీర్, చెన్నై చీఫ్ ప్లానింగ్ ఇంజనీర్‌గా ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ చీఫ్ ప్లానింగ్ ఇంజనీర్‌గా ఉదయ్‌కుమార్ రెడ్డి విధులు నిర్వహించారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి భారతదేశంతో పాటు విదేశాలల్లో నాయకత్వ, స్ట్రాటజిక్ మేనేజ్మెంట్ పై అనపేక శిక్షణా కార్యక్రమాలను పొందినట్లు దక్షిణ మధ్య రైల్వే ముఖ్య సంబంధాల అధికారి వెల్లడించారు.

**పాతబస్తీలో నాలుగున్నర కిలోల బంగారం తీసుకుని పరారైన మేనేజర్**

**చార్మినార్,జనవరి 5 ప్రభాతవార్త** : హైదరాబాద్ పాతబస్తీ చేలాపురలో బంగారం ఆభరణాలు తయారు చేసే దుకాణంలోని నాలుగున్నర కిలోల బంగారం ఆభరణాలను తీసుకుని దుకాణంలో పని చేస్తున్న మేనేజర్ పరారైన సంఘటన గురువారం చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.చార్మినార్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మల్లేషం కథనం ప్రకారం....పశ్చిమ బెంగాల్ ప్రాంతానికి చెంది న ప్రదీప్ జానా (35) పాతబస్తీ ఘాన్సీబజార్ డివిజన్ పరిధిలోని చేలాపుర ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డాడు.ప్రదీప్ జానా ఇంటి వద్ద బంగారం ఆభరణాలు తయారు చేసి నగరంలోని బంగారం షాపులకు సరఫరా చేస్తుంటాడు.కాగా ప్రదీ ప్ జానా వద్ద పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రభాస్ అనే వ్యక్తి మేనేజర్‌గా పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి మేనేజర్ ప్రభాస్ దుకాణంలో ఉన్న నాలుగున్నర కిలోల బంగారాన్ని తీసుకుని పారి పోయాడని షాపు యజమాని ప్రదీప్ జానా చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకున్న చార్మినార్ పోలీసులు అన్ని కోణాలు నుంచి ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## సాయిధరమ్ తేజ్ కోసం మహిళ హల్‌చల్

**హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త**

జూబ్లీహిల్స్‌లోని పవన్ కల్యాణ్ నివాసం వద్ద గురువారం ఓ మహిళ హల్‌చల్ చేసింది. తమిళనాడులోని మధురై ప్రాంతానికి చెందిన జోసి కమల (36) అనే మహిళ కొద్ది కాలంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేలకాలనీలో నివాసం ఉంటున్న సినీనటుడు సాయిధరమ్ తేజ్ ఇంటి వద్దకు తరచూ వస్తోంది. సాయిధరమ్ తేజ్‌ను కలవాలని, అయనతో మాట్లాడాలని ఇంటి ఎదుట బైఠాయిస్తోంది. గతంలోనూ పలుమార్లు జూబ్లీహిల్స్ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొన్నారు. తర్వాత వారి కుటుంబసభ్యులకు సమాచారం అందించి సంబంధీకులకు అప్పజెప్పారు. తాజాగా సాయిధరమ్ తేజ్..పవన్ ఇంటికి వెళ్లిన విషయం తెలుసుకొని నేరుగా అక్కడికి వెళ్లి ఇంటి ముందు బైఠాయించింది. దీంతో పవన్ కల్యాణ్ సెక్యూరిటీ సిబ్బంది అందించిన సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకొని మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆమె మానసిక స్థితి సరిగాలేదని కోర్టులో హాజరుపరిచి మానసిక చికిత్సాలయానికి తరలించేందుకు కోర్టు అనుమతి కోరుతామని జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు.

# నార్సింగిలో దారుణ హత్య

### - కత్తులతో బెదిరించి రూ.15.వేల అపహరణ

**నార్సింగి, జనవరి 5 ప్రభాతవార్త :**
బుధవారం అర్ధరాత్రి ఓ వ్యక్తిని కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు. ఈ విషాదకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. మృతుడి భార్య, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట్ మండలం హైదర్షాకోట్ గ్రామానికి చెందిన నిహారిక(హిజ్రా), కిషోర్‌లు భార్య భర్తలు. నిహారిక తరుచూ నార్సింగి సర్కిల్ ప్రాంతానికి వెళ్లి బిక్షాటన చేస్తుంది. బుధవారం రాత్రి కూడా తోటి హిజ్రాలతో కలిసి నార్సింగిలోని రక్తమైసమ్మ వద్ద ఉండగా అటుగా వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెను చెట్ల పొదల్లోకి లాక్కెళ్లి మెడపై కత్తి పెట్టి బెదిరించారు. దీంతో హడలిపోయిన నిహారిక మొబైల్ ఫోన్లు, డబ్బులు ఏమి కావాలన్నా ఇస్తాను నన్ను చంపవద్దని వేడుకుంది. దీంతో సదరు వ్యక్తులు నీవే కావాలని ఆమెను చెట్ల పొదల్లోకి లాక్కెళ్లారు. అదే సమయంలో అటుగా పెట్రోలింగ్ పోలీసులు రావడంతో ఆమెను దుండగులు వదిలేసి పారిపోయారు. బతుకు జీవుడా అంటూ నిహారిక బయటకు వచ్చి పోలీసులకు దండాలు పెట్టింది. వెంటనే తన భర్త కిషోర్‌కు ఫోన్ చేసి జరిగిన దారుణంను వివరించి, తనను తీసుకెళ్లాలని కోరింది. కిషోర్ తన స్నేహితుడు మురళితో కలిసి స్కూటీపై సంఘటనా స్థలానికి చేరుకున్నాడు. దీంతో ముగ్గురు హిజ్రాలు క్యాబ్ బుక్ చేసుకొని తమ ఇళ్లకు వెళ్లారు. పోలీసులు కూడా అక్కడి నుంచి వెళ్లిపోయారు. కిషోర్ తన స్కూటీపై హైదర్షాకోట్‌కు వస్తుండగా మార్గ మధ్యలోనే గుర్తు తెలియని దుండగులు ఇద్దరు వచ్చి కిషోర్ ఛాతిలో కత్తితో పొడిచారు. దీంతో అతడు సంఘటనా స్థలంలోనే కుప్పకూలాడు. అడ్డుకున్న మురళికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. మురళీ జరిగిన విషయంను ఫోన్‌చేసి నిహారికకు తెలిపాడు. అందరూ సంఘటనా స్థలానికి చేరుకొని కిషోర్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

**నార్సింగిలో దారి దోపిడి**

నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని మంచిరేవుల ఔటర్ రింగ్‌రోడ్డు పక్కన బుధవారం రాత్రి దారి దోపిడి జరిగింది. నిహారికపై దాడి చేయడానికి ముందే గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు కత్తులతో బెదిరించి తులసి అనే వ్యక్తి నుంచి రూ.15.వేలు లాక్కెళ్ళారు. బాధితుడు ఈ విషయంపై నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తు తెలియని దుండగుల చేతిలో మృతి చెందిన కిషోర్



పోలీసుల రాకతో ప్రాణాలతో బయట పడ్డ మృతుడి భార్య నిహారిక

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### -విద్యార్థులకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకే "మన బస్తీ మన బడి'
### -మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం 'మన బస్తీ మన బడి' కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం మసాబ్‌ట్యాంక్‌లోని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయం ఆవరణంలో మంత్రి శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన 'మన బస్తీ మన బడి' కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశం జరిగింది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, ఎమ్మెల్సీ సురభివాణిదేవి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, దానం నాగేందర్, జి.సాయన్న, కౌసర్ మొహినోద్దీన్, మౌజంఖాన్, టిఎస్‌ఈడబ్ల్యుఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి, డిప్యూటీ డీఈఓలు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గాలవారీగా పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు అవసరమైన ఫర్నీచర్, తాగునీటి సౌకర్యం, విద్యుత్తు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు, తరగతి గదులు, పాఠశాల భవనాల మరమ్మత్తులు, ప్రహరీ గోడ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలనే సిఎం కెసిఆర్ ఆలోచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26,065 పాఠశాలలుండగా, మొదటి విడతగా 9,123 పాఠశాలలను ఎంపిక చేసి పనులు చేపట్టినట్లు వివరించారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల పరిధిలో 499 ప్రాథమిక, 9 ప్రాథమికోన్నత, 182 ఉన్నత పాఠశాలలు మొత్తం 690 పాఠశాలలుండగా, 239 పాఠశాలలను ఎంపిక చేసినట్లు వివరించారు. చేపట్టిన అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా జరిగేలా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, డిప్యూటీ డీఈఓలు వారంలో నాలుగు రోజుల పాటు మీమీ పరిధిలోని పాఠశాలలను తనిఖీ చేసి పనులను పర్యవేక్షించడంతో పాటు అక్కడనెలకొన్న సమస్యలు, విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం కోసం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య, తరగతి గదుల సంఖ్య, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పూర్తిస్థాయి సమాచారంతో 11న జరిగే సమావేశానికి రావాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి వివరించారు.



'మన బస్తీ మన బడి' సమీక్షా సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

# 'నాకు క్యాన్సర్ అని అమ్మానాన్నలకు చెప్పొద్దు ప్లీజ్'

### -డాక్టర్ సుధీర్‌కుమార్ ట్విటర్‌లో షేర్ చేసిన
### -ఆరేళ్ల చిన్నారి కన్నీటి కథ

**హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త**

"డాక్టర్ నాకు క్యాన్సర్ వచ్చింది. చివరి దశలో ఉన్నా. ఎంతో కాలం బతకను. ఈ విషయం అమ్మానాన్నలకు చెప్పొద్దు ప్లీజ్. వారు తట్టుకోలేరు".. ఓ ఆరేళ్ల చిన్నారి వైద్యుడితో అన్న మాటలివి. క్యాన్సర్ సోకిందనగానే పెద్దవాళ్లే భయపడిపోతారు..అలాంటిది ఓ పసి హృదయం తట్టుకోగలదా? కానీ, ఆ చిన్నారి భయపడలేదు. ధైర్యంగా పోరాడాలనుకున్నాడు. కానీ, తనపైనే ఆశలు పెట్టుకున్న తన అమ్మానాన్నల గురించి బాధపడ్డాడు. అందుకే వారికి విషయం తెలియొద్దని ఇలా డాక్టర్‌ను బతిమాలాడు. నగరానికి చెందిన ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్‌కుమార్ ట్విటర్‌లో షేర్ చేసిన ఈ చిన్నారి కథ..కన్నీళ్లు పెట్టిస్తోంది.

"ఒక రోజు ఓపీ చూస్తుండగా..ఓ యువ దంపతులు నా దగ్గరకు వచ్చారు. వాళ్ల ఆరేళ్ల అబ్బాయి 'మను' బయట ఉన్నాడు. అతడికి క్యాన్సర్ అని, కానీ ఆ విషయం అతడితో చెప్పొద్దని వారు నన్ను కోరారు. 'బాబును చూడండి. చికిత్స గురించి సూచనలు చేయండి. కానీ వ్యాధి గురించి మాత్రం చెప్పకండి' అని అభ్యర్థించారు. నేను సరే అన్నాను. ఆ తర్వాత వీల్ ఛెయిర్‌లో మనును తీసుకొచ్చారు. అతడి పెదాలపై చిరునవ్వు. ఎంతో ఆత్మవిశ్వాసంతో, తెలివైనవాడిలా కన్పించాడు. అతని మెడికల్ రిపోర్టులు పరిశీలించిన తర్వాత తెలిసిందేంటంటే.. ఆ చిన్నారికి మెదడు క్యాన్సర్ నాలుగో దశలో ఉంది. దీనివల్ల అతడి కుడి చేయి, కాలు పక్షవాతానికి గురయ్యాయి. కొంత సేపు చికిత్స గురించి మాట్లాడిన తర్వాత మను తన అమ్మానాన్నలను బయటకు వెళ్లమని కోరాడు"

"వారు వెళ్లిపోయిన తర్వాత 'మను' నాతో మాట్లాడుతూ 'డాక్టర్ నేను ఈ వ్యాధి గురించి ఐపాడ్‌లో తెలుసుకున్నా. నాకు తెలుసు నేను ఆరు నెలల కంటే ఎక్కువ రోజులు బతకనని. కానీ, ఈ విషయం మా అమ్మానాన్నలకు చెప్పలేదు. చెబితే వారు తట్టుకోలేరు. ప్లీజ్ మీరు కూడా చెప్పొద్దు' అన్నాడు. అది వినగానే నాకు కొంత సేపు నోట మాటరాలేదు. ఆ తర్వాత ఎలాగో సర్దుకుని..జాగ్రత్తగా ఉండమని చెప్పా. ఆ తర్వాత మనును బయటకు వెళ్లిపొమ్మని చెప్పి..నేను అతని అమ్మానాన్నలతో మాట్లాడా. మను నాకు చెప్పిందంతా చెప్పి..ఇదంతా తెలియనట్లే ఉండాలని కోరా. ఎందుకంటే..ఇలాంటి సున్నితమైన విషయాలు కుటుంబానికి తెలియాలి. అప్పుడే చివరి రోజుల్లో అయినా వారిని సంతోషంగా ఉంచగలుగుతారు. ఆ తల్లిదండ్రులు కన్నీళ్లు పెట్టుకుని భారమైన హృదయంతో వెళ్లిపోయారు".

కొన్ని రోజుల తర్వాత ఈ విషయం నేను మర్చిపోయా. అలా 9 నెలల తర్వాత ఆ దంపతులు నన్ను చూడటానికి వచ్చారు. నేను వారిని గుర్తుపట్టి మను గురించి అడిగా. నెల క్రితమే మను వారిని వదిలి తిరిగిరాని లోకానికి వెళ్లిపోయాడని చెప్పారు. ఈ 8 నెలలు అతడిని ఎంతో ఆనందంగా చూసుకున్నామన్నారు" అని ఆ డాక్టర్ వివరించారు. ఈ ట్విటర్ థ్రెడ్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఆ చిన్నారి ధైర్యాన్ని. తల్లిదండ్రుల మీద అతడికున్న ప్రేమను పలువురు మెచ్చుకుంటూ, అతని ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నారు.

## అందె శ్రీను ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### తెలంగాణ ఉద్యమ నేతలు

**కంటోన్మెంట్, జనవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ కారుడు అందె శ్రీను ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో పయనించాలని మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్,ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లు తెలిపారు. గురువారం బొల్లారం ఆదర్శ నగర్‌లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమ కారుడు అందె శ్రీను సంతాప సభకు వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం ఆయన చేసిన సేవలు, పోరాటాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా అందె శ్రీను చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

తెలంగాణ ఉద్యమ నేతలు ప్రభుగుప్త, షర్విన్, పెంట శ్రీహరి, కిరణ్, జెర్రిపోతుల సాయన్న, ఎల్.పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎన్‌డిపి పనులు కోసం ట్రాఫిక్ మళ్లింపు

### కాలనీల మధ్య నుంచి భారీ వాహనాలు


రెడ్డి ఎన్‌క్లేవ్‌లో ట్రాఫిక్ జామ్

**అల్వాల్ డిసెంబరు 5 ప్రభాతవార్త:** జలవనరులు శాఖ చేపట్టిన కల్వర్టు పనులు కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నాయి. ట్రాఫిక్ మళ్లింపుకు సంబంధించి పౌరులకు సరైన సమాచారం లేకపోవడం సమస్యలకు కారణంగా మారింది. ఓల్డ్అల్వాల్ నుంచి మచ్చబొల్లారం ఆర్అండ్‌బి మార్గంలో రెడ్డి ఎన్‌క్లేవ్ జ్యోతి కాలనీ మధ్యంలో కల్వర్టు పనులు చేపట్టడం జరిగింది. ఓల్డ్అల్వాల్ చౌరస్తా సెలెక్ట్ టాకీస్ సమీపంలో టాఫిక్ మళ్లింపునకు సంబంధించి సూచనలుతో కూడిన బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ నెల 31వ తేది వరకు వాహనాలు రాకపోకలుపై ఆంక్షలు ఉంటాయని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. రాజీవ్ రహదారి నుంచి కొంపల్లి జాతీయరహదారి 44 అనుసందానంగా ఈ రోడ్డు ఉంది. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ట్రాఫిక్ మళ్లింపులో భాగంగా రాజీవ్ రహదారి అల్వాల్ తెలంగాణా తల్లి విగ్రహం నుంచి సుచిత్రకు ఓల్డ్అల్వాల్ మీదుగా వెళ్ళాల్సి ఉంటుంది. బొల్లారం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం నుంచి ఓల్డ్అల్వాల్ వెళ్లే వాహనాలు అల్వాల్ తెలంగాణా తల్లి విగ్రహం నుంచి టెంపుల్ అల్వాల్ మీదుగా పయనించాలి. ఇతర ప్రాంతాలు నుంచి వస్తున్న వాహనదారులు ఆంక్షలతో రెడ్డి ఎన్‌క్లేవ్ మచ్చబొల్లారం బస్తీ సూర్యనగర్ జ్యోతి నగర్ తదితర కాలనీలు లోపలి నుంచి వెళ్లడం జరుగుతోంది. భారీ వాహనాలు ఇక్కడే నుంచే వెళ్తుండడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థలు ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల మధ్య నుంచి చిన్న దారులు గూండా ట్రాఫిక్ మళ్ళడంతో ఉదయం సాయంత్రం వేళలలో నరకం చూస్తున్నామని తెలిపారు. భారీ వాహనాలు కాలనీలులోకి రాకుండా ట్రాఫిక్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాని వారు కోరుతున్నారు. వాహనదారులు సూచిత మార్గాలులో పయనించి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. భారీ వాహనాలు కచ్చితంగా ప్రధాన మార్గాలులోనే వెళ్ళాల్సి ఉంటుందన్నారు. ట్రాఫిక్ మళ్ళింపుకు సంబంధించి తమ పరంగా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## కంటోన్మెంట్‌ను విలీనం చేసేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయం : వికాస్‌మంచ్

**కంటోన్మెంట్, జనవరి 5 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపినందుకు గురువారం కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షులు గద్దం ఏబేలు,ప్రధాన కార్యదరిశ సంకి రవిందర్‌లు అధ్వర ంలో నిర్వహించిన కార్యక్రమానికి వివిధపార్టీకి చెందిన వందలాది మంది నాయకులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సివిఎం అధ్యక్షుడు గద్దం ఏబేలు,ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్‌లు మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో ఐలేవల్ కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నెల రోజుల్లో కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపిన వెంటనే కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్ఎంసీలో విలీనం కావడానికి గ్రీన్ సిగ్నల్ వస్తుందన్నారు. కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు వికాస్ మంచ్ చేపట్టిన ఉద్యమాలు, పోరాటాలు చేపట్టడంతో పాటు న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతికి నివేదికలు సమర్పించడంతోనే సాధ్యమైందన్నారు. 8 మందితో కూడిన ఐలేవల్ కమిటీని కంటోన్మెంట్‌లో ఉన్న 4 లక్షల మందికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ మంచ్ ప్రతినిధులు డి.బి.దేవేందర్, బొట్టుప్రభాకర్, ప్రభుగుప్త, అరుణ్ యాదవ్, బల వ్వంత్‌రెడ్డి, ఎస్.వెంకటేష్, అంబాల శ్రీను, రొట్లె సునీల్, మీనా భాస్కర్, పనస సంతోష్, దామోదర్, గిరిలు సంబరాలు జరుపుకున్నారు.


THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL - II AT: TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD

CASE NO. O.A. No. 331 OF 2022

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debts Recovery Tribunal (Procedure) Rule,1993

Bank of India, Kompally Branch
And
M/s. Marvel Precision Engineering

1. M/s. Marvel Precision Engineering Proprietor Mr. RohitDungala, Plot No.19B/6, Phase-2, IDA Patancheru, Hyderabad-502300
2. Mr. RohitDungala, R/o.H.No.2-HH/440, Street No. 9, HMT Swarnapuri Colony Miyapur-Hyderabad -500049

...Defendants

Whereas, O.A.No.331/2022 was listed before the Registrar DRT - II on 10.02.2023.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Applicant under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.20,22,337.73 Paise

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;

(I) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
(vi) You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear beforeHon'ble DRT-II on 10.02.2023at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this day 19th December,2022

By order of the Tribunal Register
Debts Recovery Tribunal -II
Hyderabad


## నాయకులు, అధికారులతో మేయర్ సమీక్షా సమావేశం

**నిజాంపేట్, జనవరి 5 ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి నాయకులు, అధికారులతో పలు అభివృద్ధిపనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్డు నిర్మాణ పనులు, ఎస్ఎన్‌డిపి నాలా పనులు, శ్మశానవాటిక, డంపింగ్‌యార్డ్, మంజీరా పైపులైన్ తదితర అభివృద్ధి పనులపై ఆయా విభాగాల అధికారులు, స్థానిక కార్పొరేటర్లతో సుదీర్ఘంగా చర్చించి, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వాకలపూడి రవికిరణ్, బాలాజీనాయక్, కో–ఆప్షన్ సభ్యులు,ఎన్ఎంసీ అధికారులు ఎస్ఈ, డీఈ, ఏఈలు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు కమ్యూనికేషన్ కంప్యూటర్ స్కిల్స్‌పై దృష్టి సారించాలి : సిఏ దీపక్ లడ్డా

**తార్నాక, జనవరి 5 ప్రభాతవార్త:** విద్యార్థులు కమ్యూనికేషన్, కంప్యూటర్ స్కిల్స్‌పై దృష్టి సారించాలని ఐసీఏఐ చైర్మన్ సిఏ దీపక్ లడ్డా పేర్కొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో గురువారం ఎంకాం విధ్యార్థుల కోసం ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఏ దీపక్ లడ్డా, కమార్స్ మాజీ ఫ్యాకల్టీ డీన్ ప్రొ. గద్దం లక్ష్మణ్ మాట్లాడుతూ విధ్యార్థులకు కామర్స్‌లో ఎన్నో అవకాశాలు, మంచి భవిష్యత్ ఉందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాణిజ్యరంగంలో అవకాశాలు, కొత్త కంపెనీలు రోజుకు సగటున 1800 నమోదు అవుతున్నాయన్నారు. వాటిలో మన రాష్ట్రం నుంచి 15శాతం కావడం మంచి పరినామం అన్నారు. సీనియర్ ప్రొ. డి. శ్రీరాములు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఎక్కువ మంది ఈ కాలేజ్‌లో ఉన్నారని వారు కష్టపడి చదువాలని సూచించారు. సీనియర్ ప్రొ. వి. అప్పారావు, సీనియర్ ప్రొ. చెన్నప్ప ప్రొ. జి. లక్ష్మణ్, జి.నరేష్ రెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులు లక్ష్యసాధనతో సమయస్ఫూర్తితో కష్టపడి చదువాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీకే కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొ. శ్రీరాములు, ప్రొ. సివి రంజని, ప్రొ. ఎస్ కవితా దేవి, డా. బి.సంధ్య, డా. కె.శ్రీనివాస్, డా. జి.శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తిని కుటుంబానికి అప్పగింత

**సరూర్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** చనిపోయాడని కుటుంబ సభ్యులు భావించిన మతిస్థిమితం లేని ఓ అభ్యాగ్యుడిని అక్కున చేర్చుకున్న నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ ఆశ్రమం ఎట్టకేలకు సదరు వ్యక్తి కుటుంబ సభ్యుల ఆచూకిని తెలుసుకొని అప్పగించింది. వివరాల్లోకి వెళ్తే.. రెండు సంవత్సరాల క్రితం మానసిక స్థితిలో లేని ఓ వ్యక్తి పెరిగిన జుట్టు, గడ్డం, మాసిన బట్టలతో సంతోష్‌నగర్ ప్రాంతంలో తిరుగుతుండగా సమాచారం అందించిన స్థానికులు మాతృదేవోభవ ఆశ్రమానికి సమాచారం ఇవ్వగా ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరి ఆ అభాగ్యుడిని ఆశ్రమానికి తీసుకొచ్చారు. ఆ తర్వాత అతనికి వసతి, భోజన సౌకర్యం కల్పించి ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఈ నేపథ్యంలో ఆ అభాగ్యుడి ఆరోగ్యం కొంత కుదుట పడి తన కుటుంబ సభ్యుల వివరాలు తెలపడంతో గిరి వారికి సమాచారం ఇచ్చి రప్పించారు. దీంతో సైదాబాద్‌కు చెందిన ముక్కెర రాజేశ్వర్‌రావు, ములగర అండాలు, రాజ్‌కుమార్‌లు ఆశ్రమానికి వచ్చి చనిపోయాడని భావించిన తమ సోదరుడైన ముక్కెర స్వామిని గుర్తించారు. ఈ మేరకు గట్టు గిరి ఆదిభట్ల ఇన్స్‌పెక్టర్ రవికుమార్, ఎస్ఐ సురేష్‌ల సమక్షంలో పిఎస్‌లో స్వామిని ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ముజీబ్‌హుసేన్‌కు సన్మానం

**గోషామహల్, జనవరి 5 ప్రభాతవార్త:** టిఎన్‌జిఓ స్కూల్ ఎడ్యుకేషనల్ శాఖ హైదరాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీని కలిసి శాలువకప్పి సన్మానించారు. విద్యాశాఖ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్. రాజ్ కుమార్, కార్యదర్శి బాస్కర్‌లు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ముగ్గురికి కంపాషినేటివ్ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ సహకారంతో కంపాషినేట్ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లుగా నియమితులైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,సభ్యులు శంకర్, గీతా, ఎం.ఎ.ముజీబ్, యూనిట్ కోశాధికారి ఎస్.డి.ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షులు రవి,జాయింట్ సెక్రటరీ జయంతిరెడ్డి,సభ్యులు ప్రియదేవ్‌ఠాకూర్, ముజాహిద్‌అలీ, పర్మేష్‌రాజు, జుల్ఫీకర్, హేమలత, షాజీదా, నాగప్రేమేష్, కొండశశాంక్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు

## బీజేవైఎం నాయకులను అరెస్టు చేసిన లాలాగూడ పోలీసులు

**తార్నాక, జనవరి 5 ప్రభాతవార్త:** పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో జరిగిన అవకతవకల గురించి బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో అరెస్టు అయిన వారిని లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిని బిజెపి రాష్ట్ర నాయకులు బండచంద్రారెడ్డి పరామర్శించి సంఘీభావం తెలిపారు. అరెస్టు అయిన వారిలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్, నాయకులు అరుణ్, సందీప్, శివాజీ, శివ, రాజు నేత, నరేష్ యాదవ్, విక్రమ్, జిల్లా కార్యదర్శి వీరన్న, స్టేట్ కన్వీనర్ కొన్నె సంపత్, చరణ్, టెంపుల్ సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరి సురేందర్‌కు ఘన నివాళులు

నార్సింగి, జనవరి 5 ప్రభాతవార్త : గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామం అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బుధవారం హఠాన్మరణం చెందారు. గురువారం హైదర్షాకోట్ స్మశాన వాటికలో శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. సురేందర్ స్నేహితులు గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఆయన చిత్రపటాలను ఉంచి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, పుర ప్రముఖులు నివాళులర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. దళితబస్తీ మొత్తం చిన్నా,పెద్ద అందరూ సురేందర్ మృతి పట్ల కన్నీరు మున్నీరయ్యారు. సురేందర్ అంత్యక్రియలలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీ, సుకుమార్, విష్ణు, శ్రీరాములు, లక్ష్మణ్, ప్రేమ్‌కుమార్ తదితర ప్రముఖులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.


సోమాజీగూడలో ముఖేష్‌గౌడ్(మెమోరియల్) కుస్తీపోటీల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విక్రమ్‌గౌడ్ తదితరులు

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

### రంగారెడ్డి జిల్లా వైద్యాధికారివెంకటేశ్వర్‌రావ్

**నార్సింగి, జనవరి 5 ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన వైద్యంను అందించేందుకు కృషి చేస్తున్నామని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్‌రావ్ పేర్కొన్నారు. నార్సింగి మున్సిపల్ పరిధిలోని మంచిరేవుల ఉప ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పోలియో వ్యాక్సిన్‌లను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రోగాలు వచ్చాక అవస్థలు పడడంకన్నా అవి రాకుండా నిత్యం కసరత్తు, వ్యాయామం, ఆసనాలు, యోగ, ప్రాణాయామం వంటివి క్రమం తప్పకుండా చేస్తుండాలన్నారు. తాజా ఆహారంను తీసుకోవాలని, రసాయన ఎరువులు కాకుండా సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయలు, పళ్లు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా సీజనల్ పళ్లు తీసుకోవడం వలన మనలో ఆయా సీజన్‌లలో వచ్చే రోగాల నుంచి తట్టుకొని నిలబడే శక్తి పెరుగుతుందన్నారు. ఏమాత్రం అస్వస్థత ఏర్పడినా నిర్లక్ష్యం చేయకూడదని, వెంటనే స్థానిక ఆసుపత్రులకు వెళ్లి వైద్యుల సూచనల మేరకు వైద్యం పొందాలన్నారు. నిరుపేదలకు కార్పోరేట్ వైద్యంను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు బస్తీ దవాఖానాలు, ఉప కేంద్రాలపై పెద్ద ఎత్తున ఖర్చు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారులు డాక్టర్ స్వర్ణ కుమారి, డాక్టర్ సృజన, డాక్టర్ పద్మ, హెచ్ఇఓ శ్రీనివాస్, వెంకటలక్ష్మీ, ఎఎన్ఎం విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి తెలుగు విశ్వవిద్యాలయ విసి వితరణ

**నాంపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :** నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జానపద కళలశాఖలో ఎంఏ జానపద కళలలో విద్యనభ్యసిస్తూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ జానపద సంగీత నృత్యంలో అద్భుత ప్రదర్శనలిస్తూ అబ్బురపరుస్తున్న దివ్యాంగురాలైన భాగ్యకు జర్మనీ సాంకేతిక పరికరంతో కృత్రిమ కాలును అమర్చడానికి అయ్యే 3లక్షలను మానవతా దృక్పథంతో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా దాతల సహకారంతో తయారీ సంస్థ ఒట్టోబాక్ ప్రతినిధులకు విశ్వవిద్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అందజేసి ప్రశంసలందుకున్నారు. భాగ్య తన జీవితంలో కొత్త అనుభూతిని పొందాలని, సకలాంగులకు తీసిపోనట్టు భవిష్యత్తులో తిరుగులేని విజయాలనందుకోవాలని ఆకాంక్షించారు. తనతోపాటు ఆర్థిక సహకారాన్ని అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ మురళీకృష్ణ, విద్యార్థులు, సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

## ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలి : శ్రీలతగౌడ్

**నార్సింగి, జనవరి 5 ప్రభాతవార్త :** ప్రజలందరూ స్వచ్ఛందంగా పరిశుభ్రతను పాటించాలని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం కిస్మత్‌పూర్ ప్రాంతంలో జరిగిన శానిటేషన్ డ్రైవ్‌లో ఆమె పాల్గొని కార్మికులకు పలు సూచనలు చేశారు. రోడ్ల పక్కన ఉన్న చెట్లు, ముళ్ల పొదలు, చెత్తను తొలగించి ట్రాక్టర్‌లో డంపింగ్ యార్డుకు తరలించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా శ్రీలతగౌడ్ మట్లాడుతూ ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే 90.శాతం రోగాలు మనకు దూరం అవుతాయన్నారు. చెత్త, నీరు నిలువ ఉంటే ఈగలు, దోమలు, బ్యాక్టీరియా, వైరస్‌లు ఉత్పత్తి చెంది అంటు వ్యాధులను వేగంగా వ్యాపింపచేస్తాయన్నారు. వ్యాధులు వచ్చాక అవస్థలు పడడం కన్నా ముందు జాగ్రత్తలు పాటించడం మంచిదన్నారు. కార్పోరేషన్ నుంచి నిత్యం రోడ్లన్నింటిని శానిటేషన్ సిబ్బంది శుభ్రం చేస్తున్నారని, రోడ్లకు ఇరువైపులా చెత్త ఉండకుండా జాగ్రత్త పడుతున్నారన్నారు. కార్యక్రమంలో కార్పోరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్, జవాన్లు మల్లేష్, సురేష్, యాదగిరి, సుభాష్, నరేందర్, రామాంజనేయులు, కృష్ణ, వెంకటేష్, గిరి, శ్రీధర్, నవీన్, మీర్జా తౌఫిక్, లక్ష్మీనారాయణ, జగన్, రాము పాల్గొన్నారు.

### ఉచిత కంటి పరీక్షలు

**అల్వాల్, జనవరి 5 ప్రభాతవార్త:** నందికంటి శ్రావణ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు శిభిరం జరిగింది. వెంకటాపురం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ మహిళా భవన్ లో జరిగిన శిభిరానికి ముఖ్య అతిథిగా ఫౌండేషన్ చైర్మన్ జిల్లా పిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మూడు వందలకు పైగా రోగులకు వైద్యులు పరీక్షలు చేశారు. రోగులకు ఉచితంగా కంటి అద్దాలు మందులుతో పాటుగా అవసరమైతే శస్త్ర చికిత్సలు చేయిస్తామని నందికంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు నిమ్మ అశోక్‌రెడ్డి సిఎల్ యాదగిరి శ్రీనివాస్ శివకుమార్ శంకర్ వీనస్ మేరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్యాయత్నం

**చార్మినార్,జనవరి 5 ప్రభాతవార్త :** భర్తతో గొడవ పడి ఓ భార్య ఇద్దరు పిల్లలతో కలిసి గురువారం హిమాయత్ సాగర్‌లో దూకటానికి యత్నించిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్‌షా కోట ప్రాంతానికి చెందిన కుర్మమ్మ (29) సాయి భార్యా భర్తలు. వీరికి జశ్విత (6) జస్వంత్ (5) సంతానం కలరు.కాగా ప్లంబర్‌గా పని చేస్తున్న కుర్మమ్మ భర్త సాయి తాగుడుకు అలవాడు పడ్డాడు.తాగిన మైకంలో భర్త సాయి భార్య కుర్మమ్మను కొడుతుండేవాడు.భర్త వేధింపులు భరించలేక కుర్మమ్మ గురువారం తన ఇద్దరు పిల్లలైన జశ్విత,జస్వంత్‌లను తీసుకుని హిమాయత్ సాగర్‌లో దూకి చని పోవటానికి యత్నించింది. ఇది గమనించిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ శ్యామ్‌సుందర్‌రెడ్డి,ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పరుగెత్తుకుని వచ్చి తల్లి, ఇద్దరు పిల్లలను కాపాడి పోలీస్ వాహనంలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.తల్లి,పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చిన అనంతరం విడిచి పెట్టామని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ నాగేందర్ బాబు తెలిపారు.

## భవనంపై నుంచి కిందపడి వ్యక్తి మృతి

**దుండిగల్, జనవరి 5 ప్రభాతవార్త:** నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి కిందపడి వాచ్‌మెన్ మృతిచెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కుల్చారం మండల కోనాపురం గ్రామానికి చెందిన చెనెల్లి భాగయ్య(52),స్వరూప దంపతులు జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ సింహపురి కాలనీలో నివాసం ఉంటున్నాడు.అదే ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనానికి వాచ్‌మెన్‌గా పని చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో భవనం 6వ అంతస్తులో భాగయ్య నీటిని పడుతుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో తీవ్రగాయాలు కాగా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. భాగయ్యను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఎస్ఓటీ కానిస్టేబుల్స్‌పై గుర్తుతెలియని దుండగుల దాడి

**జీడిమెట్ల, జనవరి 5 ప్రభాతవార్త:** గుర్తుతెలియని దుండగులు మాదాపూర్ ఎస్ఓటీ పోలీస్ కానిస్టేబుల్స్‌పై కత్తితో దాడికి పాల్పడిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి సిక్కుల బస్తీకి ఓ కేసు విషయమై ఎస్ఓటీ కానిస్టేబుల్స్ రాజు, వినయ్‌లు విచారణకు వెళ్ళి అక్కడ ఉన్న సిక్కుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో గుర్తుతెలియని దుండగులు ఒక్కసారి కత్తితో రాజు, వినయ్‌లపై దాడికి దిగడంతో గాయాలు అయ్యాయని, వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కానిస్టేబుల్స్ రాజు, వినయ్‌లపై దాడికి పాల్పడింది ఎవరనే విషయం స్పష్టంగా తెలియరాలేదని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

## హిమాయత్‌సాగర్‌లో దూకేందుకు యత్నించిన వివాహిత

**హైదరాబాద్, జనవరి 5 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్ చెరువులో దూకడానికి యత్నించిన ఓ వివాహిత, ఆమె ఇద్దరు పిల్లలను రాజేంద్రనగర్ ట్రాఫిక్ సిఐ శ్యాంసుందర్‌రెడ్డి కాపాడారు. భర్తతో గొడవ పడి తన ఇద్దరు పిల్లలతో హిమాయత్‌సాగర్ చెరువు వద్దకు ఓ మహిళ చేరుకుంది. పిల్లలతో కలిసి చెరువులో దూకడానికి యత్నించిన మహిళను చూసి చెరువు వద్దకు ట్రాఫిక్ పోలీసులు పరుగులు తీశారు.మహిళను, ఇద్దరు పిల్లలను ట్రాఫిక్ సిబ్బంది వెనక్కి లాగేశారు. అనంతరం వారిని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు. వివాహిత బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ హైదర్‌షా కోట్ ప్రాంతానికి చెందిన కుర్మమ్మగా గుర్తించారు. చిన్నారులు జశ్విత, జస్వంత్ అని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ పోలీసులు ఆమెకు కౌన్సెలింగ్ చేసి ఇంటికి పంపించారు.


IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD

O. S. No: 1705/2019

Between:
State Bank of India ... Plaintiff
AND
Mrs. Banoth Kalpana, aged major, Occ: Employee, R/o. Venkadri Township, Narapally, Ghatkesar-500088 ....Defendant

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on 24.01.2023. Hence your are hereby directed to appear before the said court on 24.01.2023 at 10.30 AM personally or through an advocate failing which the matter will be heard in your absence.

//By order of the Court//

B. Sriram Kartik, S Kishore
Advocates, Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyderabad-500 068.

NOTICE

IN THE COURT OF THE XXVI ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT: AT : HYDERABAD
O.O.P. No: 64 OF 2022
BETWEEN:
IN THE COURT OF THE CHIEF JUDGE, CITY CIVIL COURT: AT : HYDERABAD
O.O.P. No: 64 OF 2022
BETWEEN:
1. B. Chandra Mohan
2. Kumari. B. Tulasi ...PETITIONERS
And
ALL CONCERNED ...RESPONDENT
TO
ALL CONCERNED

Whereas the petitioners filed the above application U/S 53 OF THE MENTAL HEALTH ACT 1987 AND SEC.14 of THE RIGHTS OF THE PERSONS WITH DISABILITIES ACT, 2016 to Appoint Petitioner No.1 as Guardian of Petitioner No.2 who is mentally ussound. The said application is posted to 01.02.2023 at 10.30 A.M. If any body has got any objections or claims they may appear on the said date and time and file their objections and claims. Otherwise the matter will be heard and determined.

(BY ORDER OF THE COURT)

Sd/- R. VINOD REDDY, Advocate
182/3RT, Vijayanagar Colony, Hyderabad-500047.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL II, IST FLOOR, TRIVENI COMPLEX, ABIDS: AT HYDERABAD
O.A.NO. 596 OF 2021

Between:
BANK OF BARODA ,BANJARAHILLS BRANCH ........APPLICANT
AND
M/S ARUNA TRADERS & others .......DEFENDANTS

SUMMONS ISSUED UNDER RULE 23(VIII) OF THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE ) RULES -1993

To,
1. M/S ARUNA TRADERS Rep.by its Proprietrix Mrs. POTHULA ARUNA W/o Pothula Srinivas Office at:6-3-347/9/N, Flat No: 8, First Floor,NV Plaza, Circle 10, Secunderabad 500017.
2. Mrs. POTHULA ARUNA W/o Pothula Srinivas, Aged about : Major, Occ: Business, Office at:6-3-347/9/N, Flat No: 8, First Floor, NV Plaza, Circle 10, Secunderabad 500017

Whereas the applicant has instituted an application U/s.19 of the Recovery of Debts due to the Banks and Financial Institutions Act.1993 against the defendants for the recovery of a sum mentioned therein together with current and the future interest and for other reliefs. You are hereby required to show cause within 30 days of the service of the summons on 27-02-2023 at 10-30 AM in the forenoon in person or by an Advocate duly instructed as why the relief prayed should not be granted. In case of default the application will be heard and determined ex-parte. Given under my hand and the seal of the Tribunal on this 12th December 2022 .

(By order)
M.R.S. GOPAL, B.com., L.L.M., M.B.A., Advocate
OFF : H.No.8-3-167/A/29, Vikaspuri colony, near A.G's colony , Hyderabad-500038
Mobile; 8790145150,
E-mail: atyagopal.1972@gmail.com,,
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL II

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-1 3RD FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD-500001,AT: HYDERABAD
Case No.O.A./ 205/2022

BETWEEN:
Canara Bank, N.S.Road Branch, Hyderabad ...Applicant
AND
M/s.Sri Krishna Extrusion Technics and another. ...Defendants

To,
1. M/s. SRI KRISHNA EXTRUSION TECHNICS, (D.1), Rep.by its sole proprietor Smt.Reena Jain, R/o. 7-3-116-118, Sy.No.72, 73, Katedan Industrial Area, Gagan Pahad, Hyderabad-500 077.
2.SMT.REENA JAIN, (D.2) W/o.Sri Rakesh Roshan Jain a/a 45 Yrs, Occ: Business, R/o. Flat No.504, KBR manicom Residency, H.No.8-3-965/A/1, Sri Nagar Colony, Hyd.-500 073.

Whereas the OA No.205 of 2022 was listed before the Hon'ble Presiding Officer on 30.12.2022. Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the Said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.1,77,31,805.14 Ps., (Rupees One Crore Seventy Seven Lakhs Thirty One Thousand Eight Hundred and Five and Fourteen Paise Only). In accordance with Sub-Section (4) of Section 19 of the Act, You the defendants are directed as under:- (i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted. (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application: (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties: (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal: (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets. You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, on 31.01.2023 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence. Given under my hand and seal of this Tribunal on this the 30th Day of December 2022.

Sd/- REGISTRAR,
DEBTS RECOVERY TRIBUNAL-I
3rd Floor, Triveni Complex Abids, Hyderabad-500001.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-1 3RD FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD-500001,AT: HYDERABAD
Case No.O.A./ 267/2022

BETWEEN:
Canara Bank, N.S.Road Branch, Hyderabad ...Applicant
AND
M/s. Sri Extrusion Technics and others. ...Defendants

To,
1. M/s. SRI EXTRUSION TECHNICS, (D.1) Rep. by its partner Sri Rakesh Roshan Jain, R/o. 7-3-116 to 118, Sy.No.72,73, Katedan Industrial Area, Gagan Pahad, Hyderabad-500 077.
2. SRI RAKESH ROSHAN JAIN, (D.2) S/o. Late Ramchander Jain, Partners of M/s. Sri Extrusion Technics, a/a 50 yrs, Occ: Business, R/o. 7-3-116 to 118, Sy.No.72, 73, Katedan Industrial Area, Gagan Pahad, Hyderabad- 500 077 and Flat No.504, KBR Manicom Residency, Sri Nagar Colony, Hyd.-500 073.
3. Smt. Rajini Jain W/o. Sri Ajay Kumar, (D.3) partner of M/s. Sri Extrusion Technics, a/a Major, Occ: Business, R/o. H.No.4-7-45/3, Attapur, Back side hanuman Temple, Maruthi Nagar, Rajendranagar, Hyderabad-500 048.

Whereas the OA No.267 of 2022 was listed before the Hon'ble Presiding Officer on 02.01.2023. Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons/Notice on the Said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.1,52,32,232.85 Ps., (Rupees One Crore Fifty two Lakhs Thirty two Thousand Two Hundred and Thirty two and Eight five Paise Only). In accordance with Sub-Section (4) of Section 19 of the Act, You the defendants are directed as under:- (i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted. (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application: (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties: (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal: (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets. You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar, on 25.01.2023 at 10.30 A.M. failing which the application shall be heard and decided in your absence. Given under my hand and seal of this Tribunal on this the 2nd Day of January, 2023.

Sd/- REGISTRAR,
DEBTS RECOVERY TRIBUNAL-I
3rd Floor, Triveni Complex Abids, Hyderabad-500001.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC
ప్రధాన రవాణా కార్యాలయం, కూకట్‌పల్లి జోన్

నిట్ నెం.13/GHMC/KPZ/CTO/2022-23, తేది: 05.01.2023, పని పేరు: నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసుకొనుట, అంచనా విలువ/ECV: రూ.19.72 లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ/చివరి తేది మరియు సమయము: 06.01.2023న ఉ.11.00 గం.లు, 16.01.2023న ఉ.11.00 గం.లు, అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ డి. గోవర్ధన్ గౌడ్, ప్రధాన రవాణా అధికారి, కూకట్‌పల్లి జోన్, GHMC, సెల్: 9154299633. తదుపరి వివరములను ఇ–ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in పై చూడవచ్చును. సం/– చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి, కూకట్‌పల్లి జోన్

DIPR.No.11008-PP/CL/Advt/1/2022-23, తేది: 05.01.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC
సూపరింటెండింగ్ ఇంజనీరు, HL & WBM సర్కిల్, హైదరాబాద్

Engg-GHMC-సరస్సులు–SE/HL&WBMC-దిగువ పనుల కొరకు టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. వ.నెం.1: టెండరు ప్రకటన నెం.77/SE/HL&WBMC/2022-23, తేదీ:05.01.2023. పనిపేరు:Engg-GHMC- చెరువులు–రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, నానక్‌రామ్‌గూడలోని రంగలాల్‌కుంటలో కలుస్తున్న డ్రైనేజిని మళ్లించుట. అంచనా విలువ: రూ.86.10 లక్షలు. (2) 78/SE/HL&WBMC/2022-23, తేదీ: 05.01. 2023. పనిపేరు:Engg-GHMC- చెరువులు–సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర మండలం, పటేల్‌గూడ గ్రామం, ఈగలసాగర్ చెరువుకు చైన్ లింక్ మెష్ ఫెన్సింగ్ వేయుట. ప్రధాన కట్టను బలోపేతం చేయుట మరియు మరమ్మతులు. అంచనా విలువ: రూ.157.47 లక్షలు. (3) 79/SE/HL&WBMC/2022-23, తేదీ: 05.01.2023. పనిపేరు: Engg-GHMC- చెరువులు–రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, హాఫీజ్‌పేట గ్రామములోని రాజామొహమ్మద్ కుంటలో కలుస్తున్న డ్రైనేజి మళ్లింపు మరియు కట్టను నిర్మించుట. అంచనా విలువ: రూ.130.49 లక్షలు. (4) 80/SE/HL&WBMC/2022-23, తేదీ: 05.01.2023. పనిపేరు:Engg-GHMC- చెరువులు–హైదరాబాద్ జిల్లా, షేక్‌పేట్ (గ్రా॥మరియు మం॥) లోని కొత్తచెరువులో కలుస్తున్న మురుగును 1400 మి.మీ.ల డయా పైప్‌లైన్ వేయుట ద్వారా మళ్లించుట మరియు కట్ట మరియు తూముల నిర్మాణం. అంచనా విలువ: రూ.155.67 లక్షలు. (5) 81/SE/HL&WBMC/2022-23, తేదీ: 05.01.2023. (8వ పిలుపు): పనిపేరు:Engg-GHMC- చెరువులు– రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, మైలార్‌దేవ్‌పల్లి గ్రామములోని పల్లెచెరువునకు ఫెన్సింగ్ నిర్మాణము. అంచనా విలువ: రూ.80.28 లక్షలు. పై టెండర్ల సమర్పణకు చివరి తేదీ మరియు సమయం మరియు తదుపరి వివరముల కోసం www.tender.telangana.gov.in ను చూడగలరు.

సం/– సూపరింటెండింగ్ ఇంజనీరు, HL & WBM సర్కిల్, హైదరాబాద్, 9989930605.

DIPR.No.11019-PP/CL/Advt/1/2022-23 తేదీ: 05.01.2023

## ఏ దేశంలోనైనా సత్తా చాటేలా తెలంగాణ విద్యార్థులు తయారవ్వాలన్నదే కెసిఆర్ ఆకాంక్ష: మంత్రి సబితారెడ్డి



ప్రదర్శనను ప్రారంభించి ప్రసంగిస్తున్న మంత్రి సబితారెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణ విద్యార్థులు ప్రపంచంలో ఏ దేశంలోనైనా ప్రతిభా పాటవాల్లో పోటీ పడేలా తయారవ్వాలన్నదే ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్ ఆకాంక్ష అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ కార్పొరేషనన్‌లోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనోపకరణ కృత్యాల ప్రదర్శనకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి తిలకించారు. అనంతరం పాఠశాలలో జిల్లెల నర్సింహారెడ్డి కళావేదికపై నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో స్పష్టమైన మార్పులు వచ్చేలా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా గురుకులాలకు ప్రాధాన్యతనిచ్చి వాటిని ఏర్పాటు చేసి ఇంగ్లీష్ మీడియంలో సైతం నాణ్యమైన విద్యా బోధన జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ప్రధానంగా మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలే మారుస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తాజాగా తొలిమెట్టు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ద్వారా ప్రాథమిక విద్యార్థులకు సులభంగా పాఠాలు అర్థమయ్యేలా విద్యాబోధన జరుగుతున్నదని తెలిపారు. ఇటి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో అభ్యాసన వేగం పెరుగుతుందనీ అంతేకాకుండా ఉపాధ్యాయులు సృజనాత్మక బోధన చేయడంద్వారా సత్ఫలితాలు వస్తునా ్నయని వెల్లడించారు. విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకే ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని సబితారెడ్డి తెలిపారు. దీని ద్వారా విద్యార్థులం దరూ ఏ గ్రేడ్‌లో ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్‌రెడ్డి, మీర్‌పేట్, బడంగ్‌పేట్ మేయర్లు ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇ బ్రాంశేఖర్, రంగారెడ్డి డిఇఒ సుశీందర్‌రావు, మండల విద్యాధికారి కృష్ణ, కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పంతంగి మాధవి వెంకటేశ్వరరావు, రెండు కార్పొరేషన్లకు చెందిన పలువురు కార్పొరేటర్లు, వివిధ మండలాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రాలతో మహిళలకు రక్షణ



సఖి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సబిత, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, జనవరి 5 ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం సఖి కేంద్రం అని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించిన సఖి కేంద్ర భవాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సఖి కేంద్రాలు మహిళలకు రక్షణ కలిపించే కవచంలా పని చేస్తాయన్నారు. సమాజంలో మహిళలు, హిస వేధింపులనుండి బయటపడేలా సఖి కేంద్రాలు భరోసా కల్పిస్తాయన్నారు. మహిళ హెల్ప్‌లైన్ 181కు ఫోన్ చేయాలని, మహిళలకు ఏదైనా అనుమానం వస్తే వెంటనే 1098, 100 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. సిఎం కెసిఆర్ మహిళల భద్రతలకు షీటీం లు ఏర్పాటు చేసారని, నేడు దేశానికే ఆదర్శమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి మోతి, లక్ష్మీదేవి, మూర్తి, నాయకులు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చింతల రవికుమార్, రాంనర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బధిర విద్యార్థులకు హాస్టల్‌ను నిర్మించాలి



మంత్రి కొప్పుల ఈశ్వర్, ఛైర్మన్ వాసుదేవరెడ్డిలకు వినతి పత్రం సమర్పిస్తున్న బధిర ప్రతినిధుల

**మలక్‌పేట, జనవరి 5 ప్రభాతవార్త :** బధిర విద్యార్థులకు నూతన హాస్టల్‌ను నిర్మించాలని, హైదరాబాద్ అసోసియేషన్ ఆఫ్ డెఫ్ అధ్యక్షుడు ముజాహిద్ అలీఖాన్, ఉపాధ్యక్షుడు సయ్యద్ ఖదీర్ అలీఖాన్, ప్రధాన కార్యదర్శి ఒమర్ బిన్ అబుద్, విజయ్ పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వికలాంగుల సంక్షేమ శాఖ ఛైర్మన్ డాక్టర్ వాసుదేవరెడ్డి, డైరెక్టర్ శైలజను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బధిర విద్యార్థులకు నూతన హాస్టల్ భవనం నిర్మించాలని, లేదా మలక్‌పేట ప్రభుత్వ బధిర పాఠశాలలో ఖాళీగా ఉన్న భవనాన్ని బధిర విద్యార్థుల హాస్టల్ నిర్వహణకోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. బధిర విద్యార్థులకు జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా అస్మాన్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎపిడిసి కేంద్రాన్ని బధిర పాఠశాలకు తరలించడానికి ప్రయత్నాలు జరుగతున్నాయని దానిని మరోప్రాంతానికి తరలించాలన్నారు.

## నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించిన చంద్రబోస్

**తార్నాక, జనవరి 5 ప్రభాతవార్త:** నమ్మకంగా పనిచేసిన ఏ సంస్థనైనా ప్రజలు ఆదరిస్తారని ప్రముఖ సినీగేయ రచయిత చంద్రబోస్ పేర్కొన్నారు. సియోరా గ్రూప్ రియల్ ఎస్టేట్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న చంద్రబోస్ సియోరా రూపొందించిన కేలండర్,డైరీని సంస్థ ఎండిలు డా.రాజిరెడ్డి, సంతోష్‌రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల స్వంత ఇంటి కళను నెరవేరుస్తూ అనతికాలంలోనే ప్రజల మన్నలను పొందుతున్న సంస్థ సియోరాను ప్రజలు ఆదరిస్తుండటం సంతోషమన్నారు. కార్యక్రమంలో సినీ దర్శకుడు అమరేందర్, సంస్థ డైరెక్టర్లు కిరణ్‌కుమార్, శివారెడ్డి, సతీష్, ఉపేందర్ రావు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన పదవికి న్యాయం చేస్తా : సముద్రాల



ఛైర్మన్ సముద్రాలను సన్మానిస్తున్న కొత్త రామారావు బృందం

**కుషాయిగూడ, జనవరి 5 ప్రభాతవార్త :** తనకు కట్టబెట్టిన పదవికి సముచిత న్యాయం చేస్తారని దెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఢిల్లీ అధికార ప్రతినిధిగా ఉన్న ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించిన సందర్భంగా మాజీ కార్పొరేటర్ లయన్స్ ఆసుపత్రి ఛైర్మన్ కొత్త రామారావు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పాశం పాల్ రెడ్డి, బేతాళ బాల్‌రాజ్, వెంకట హరి గుప్త, వెంకట్ రాజు, లక్ష్మీనారాయణ, దుర్గ, వెంకట హరి, చిన్న యాదవ్, కృష్ణ, రాజశేఖర్ రెడ్డి, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేర బాధితులకు సత్వర న్యాయం చేయాలి : రాచకొండ సిపి చౌహాన్



పోలీసు అధికారులతో మాట్లాడుతున్న రాచకొండ సిపి చౌహాన్

**నేరెడ్‌మెట్, జనవరి 5 ప్రభాతవార్త:** నేర బాధితులకు సత్వర న్యాయం అందించేది పోలీసులే అని రాచకొండ పోలీస్ కమీషనర్ డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం నేరెడ్‌మెట్ వాయుపురిలోని రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి జోన్ పరిధిలో నేరాల నియంత్రణ, సమాజం శాంతియుతంగా ఉండేలా, డ్రగ్స్‌ను నివారించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నేరాలకు పాల్పడే నిందితులకు అడ్డుకట్టవేసే విధంగా కమ్యూనిటీ పోలీసింగ్, సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. నేటి యువత చెడు మార్గాల్లో పయణించకుండా ఉండడానికి వారు సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు నేటి యువత దూరంగా ఉండాలన్నారు. పెరుగుతున్న సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డీసిపి,ఏసిపి, ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత కరవు : కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి, జనవరి 5 ప్రభాతవార్త :** జడ్పీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మధ్యాహ్న ఆహారాన్ని కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. వంట గదిలోకి వెళ్ళగానే వాసనకు కార్పొరేటర్ వాంతులయ్యాయి. వంటలో నాణ్యత లేదని వెంటనే పేరెంట్స్ మీటింగ్ అరేంజ్ చేయాలని హెడ్‌మాస్టర్ విల్సన్‌కు సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో ఒక్క భోజనానికి ఉన్నత పాఠశాలకు కేవలం 7.45 రూపాయలు, ప్రాథమిక పాఠశాలకైతే 4.50 గుడ్డు పెట్టిన రోజు రూ.5 అదనంగా ఇస్తుండడంతో భోజనంలో నాణ్యత పాటించలేకపోతున్నామని హెడ్మాస్టర్ తెలిపారు.

## వేణుగోపాలచారికి సత్కారం

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సముద్రాల వేణుగోపాల్‌చారిని ఎల్బీనగర్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ప్రమాణ స్వీకారం ప్రాంగణము వద్ద శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళ్లెం గిరిప్రసాద్, వక్కలంక శ్రీనివాసరావు, కల్పవల్లి, లోక ఈశ్వర్, వాణి పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు చూసి మోసపోవద్దు

**నేరెడ్‌మెట్, జనవరి 5 ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో ప్రకటనలు చూసి మోసపోవద్దని నేరెడ్‌మెట్ పోలీసులు తెలిపారు. గురువారం నేరెడ్‌మెట్ పోలిస్టేషన్ పరిధిలోని దీన్‌దయాల్ నగర్ పాషా పాఠశాలలో సైబర్‌క్రైమ్ అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు. సామాజిక మాధ్యమాల్లో లోన్స్, ఓఎల్ఎక్స్, పిషింగ్ లింక్స్, స్క్రీన్ షేరింగ్, క్యూఆర్ కోడ్ తదితర ప్రకటనలు చూసి మోసపోవద్దని అలా చేయడం వల్ల డబ్బును పోగొట్టుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెడ్‌మెట్ పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో అన్నదానం ఎంతో గొప్పది: లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ, జనవరి 5 ప్రభాతవార్త :** అన్ని దానాలలో అన్నదానం ఎంతో గొప్పనైనదని బి ఎల్ ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డివిజన్ కందిగూడా సాయిబాబా మందిరంలో సీనియర్ నాయకులు ది సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న దాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పలు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తూ అనేక అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సికిందర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, చంద్రయ్య మహేష్ గౌడ్, అరుణ్, కుమార్ గౌతమ్ కళ్యాణ్ అంబికా, వాణి, తేజస్విని, సరోజ ఆశారాణి, నాగేశ్వరి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రాల వేణుగోపాలచారికి బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక సన్మానం

**సరూర్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులై గురువారం బాధ్యతలు స్వీకరించిన సముద్రాల వేణుగోపాలచారిని మహేశ్వరం నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాల ఐక్య వేదిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక నాయకులు మంగు రాఘవరావు, చక్రవర్తుల జగన్మోహనాచార్యులు, కొట్టూరు ప్రమోద్‌కుమార్, దేరం భాస్కర్ శర్మ, రంగరాజు యాదగిరిరావు, వేముల రవికుమార్, రాజేశ్వరి శర్మ తదితరులు కార్పొరేషన్ కార్యాలయానికి తరలివెళ్ళి అక్కడ వేణుగోపాలచారికి శుభాకాంక్షలు తెలిపి శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానం చేశారు.

## ఉప్పల్‌లో రూ.35లక్షలతో సిసి రోడ్డు పనులు : ఎమ్మెల్యే బేతి



విజయపురికాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, జనవరి 5 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ విజయపురి కాలనీలో రూ.35లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పురాతన దెబ్బతిన్న రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రూ.15లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ నాగేందర్, డిఇ నిఖిల్‌రెడ్డి, ఎఇ వసంత, కాలనీసంఘం అధ్యక్షుడు పెద్దోళ్ల నాగిరెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, డివిజన్ అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి, మస్కు సుధాకర్, చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.3కోట్లతో మాడల్ స్మశానవాటిక



మేయర్ విజయలక్ష్మిని సత్కరిస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్

**ఉప్పల్, జనవరి 5 ప్రభాతవార్త :** చిలుకానగర్‌లో మాడల్ స్మశానవాటిక నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేసినట్లు స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మాడల్‌స్మశానవాటికకు రూ.3కోట్లు నిధులు మంజూరు చేసిన సందర్భంగా ఆమెను కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిలుకానగర్ స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ స్టాండింగ్ కమిటి ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. స్మశానవాటిక అభివృద్ధిపై ఇప్పటికే పలుమార్లు మేయర్, ఎమ్మెల్యేలను కలిసి పలుమార్లు విన్నవించామని, స్టాండింగ్ కమిటి అమోదంతో డివిజన్ అభివృద్ధి పథంలో సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బన్నాల ప్రవీణ్, ఏదుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, శ్యామ్, బాలు, సుభద్ర, సరిత, షానాజ్, లక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంటీఎస్ స్టాప్‌కి వాజ్‌పేయి పేరు పెట్టాలని వినతి

**మల్కాజిగిరి, జనవరి 5 ప్రభాతవార్త :** సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి మల్కాజ్‌గిరిలో అజంతా ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో స్టాపేజ్ కోసం, సీనియర్ సిటిజన్స్‌కోసం లిఫ్ట్‌తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి, వాజ్‌పేయి నగర్ దగ్గరున్న ఎంఎంటీఎస్ స్టాప్‌కి వాజ్‌పేయి పేరు పెట్టాలని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి పేరుపై వినతి పత్రం సమర్పించారు. ఇందుకు స్పందించి శ్రీనివాస్‌రెడ్డి ఫుట్ ఓవర్ బ్రిడ్జి త్వరలోనే నిర్మిస్తామని, వాజ్‌పేయినగర్ రైల్వేస్టేషన్‌కి పేరు ప్రతిపాదన జిల్లా కలెక్టర్ పంపించాలని సూచించారు. ఎంఎంటీఎస్‌నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు రావాల్సిందని, స్టేషన్‌లో ఆగే రైళ్ల సంఖ్య పెరగాలంటే టికెట్లు కొనే వారి సంఖ్య పెంచితే సులభతరమవుందని తెలిపారు.

## మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత: సుజాతనాయక్



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్

**సైదాబాద్, జనవరి 5 ప్రభాతవార్త:** హస్తినాపురం డివిజన్‌లోని అన్ని కాలనీలలో మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ బానోత్ సుజాతనాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని సూర్య టౌన్‌షిప్, వివేకానంద నగర్‌లలో కొనసాగుతున్న రోడ్లనిర్మాణపనులను ఎఇ హేము నాయక్‌తో కలిసి పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్ల నిర్మాణ ంలో తగిన నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆయా కాలనీలలోని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ద్వితీయ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, జనవరి 5 ప్రభాతవార్త :** తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ద్వితీయ మహాసభల గోడపత్రికను ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఆవిష్కరించారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు యోగానంద్, ప్రధాన కార్యదర్శి యారా నవీన్ నేతృత్వంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈనెల 8న పటాన్చెరు లోని జిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగే ద్వితీయ మహాసభల కు జర్నలిస్ట్ సోదరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని యోగానంద కోరారు. అదేవిధంగా 9, 10 ఐజేయు పదవ ప్లీనరీ సమావేశం కొనసాగుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు టీయూడబ్ల్యూజే కోశాధికారి దశరథ్, ఉపాధ్యక్షుడు టికారం, శ్రీకాంత్‌యాదవ్, సూర్య ప్రసాద్, మధు, వెంకట్, గుండె.సాయికుమార్, సర్వర్, అవినాష్, అశోక్, హన్స్ రాజ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## కాంకర్డ్ డ్రగ్స్ కంపెనీని వెంటనే మూసివేయాలి

**తుర్కయంజాల్, జనవరి 5 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ బ్రాహ్మణపల్లిలోని కంకర్డ్ డ్రగ్స్ కంపెనీని మూసివేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని, కంపెనీ యాజమాన్యం మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని పర్యావరణవేత్త, సిపిఐ రాష్ట్ర సభ్యులు ఒరుగంటి యాదయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు, మత్స్య కార్మికులు, వివిధ పార్టీల నాయకులు కంపెనీ గేటు ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ కంపెనీ యాజమాన్యం పర్యావరణ నిబంధనలను ధిక్కరించి ప్రాణాంతకర రసాయన పదార్థాలను చెరువులో కలుపుతుండడంతో గతేడాది లక్షలాది చేపలు మృత్యువాత పడ్డాయన్నారు. కంపెనీ లాభం కంటే నష్టం కలిగించే పనులు ఎక్కువగా చేస్తుందని, పొల్యూషన్ అధికారులు వెంటనే కంపెనీ యాజమాన్యానికి క్లోజర్ ఆర్డర్ జారీ చేసి కంపెనీని మూసివేసి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార్మిక నాయకులు గోరింకల నరసింహాతో పాటు మత్స్యకార్మికులు, రైతులు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## టిఎల్ఎం మేళాను సందర్శించిన మేయర్ చిగిరింత పారిజాత



టిఎల్ఎం మేళాలో ప్రదర్శనలను తిలకిస్తున్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళాను బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె బోధనోపకరణ కృత్యాల ప్రదర్శనను తిలకించి మాట్లాడుతూ ఇది చాలా మంచి కార్యక్రమమని కితాబిచ్చారు. దీనివల్ల పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో విద్యను బోధిస్తారని తెలిపారు. అంతేకాకుండా కొత్త నైపుణ్యాలద్వారా ఉపాధ్యాయులు,విద్యార్థుల్లో మంచి ఫలితాలు కనిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, మీర్‌పేట్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎర్రబెల్లి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం : కొప్పుల నర్సింహ్మారెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ నర్సింహ్మారెడ్డి

**హయత్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** స్మశాన వాటికలో సమస్యలను సాధ్యమయినంత త్వరలో పరిష్కరిస్తానని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. హయత్‌నగర్ వీరభద్రనగర్‌కాలనీలోని దళితుల స్మశానవాటికను గురువారం పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బోరుమోటరు పనిచేయడం లేదని, స్నానపు గదుల తలుపులు ఏర్పాటు చేయాలని, చుట్టుపక్కల కాలనీవాసులు చెత్తను స్మశాన వాటికలో వేస్తున్నారని తెలిపారు. స్మశాన వాటికలో పిచ్చిమొక్కలు, కంపచెట్లను పూర్తిగా తొలగించాలని కోరారు. దీనిపై కార్పొరేటర్ స్పందిస్తూ... స్మశాన వాటికలో అన్ని సమస్యలను పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. స్మశాన వాటిక ముఖద్వారపు గేటు, ఆర్చి కూడా ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పొరందస్వామి, ఎర్ర రవీందర్, పొరందసాయి, ఎర్ర హరి బాబు, నవీన్‌గౌడ్, యాదగిరియాదవ్, సిద్ధు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ అవిష్కరణ : బొంతు

**ఉప్పల్, జనవరి 5 ప్రభాతవార్త :** మున్నూరు కాపు సంఘం కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను గురువారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, సంఘం గౌరవ అధ్యక్షురాలు ఆకుల లలిత అవిష్కరించారు. ఈ మేరకు సంఘం నియోజకవర్గ కన్వీనర్ గంధం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు సంఘం నేతలు పాల్గొని క్యాలెండర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపుల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పుటం పురుషోత్తమ్‌రావు,నగర అధ్యక్షులు ఆర్.వి.మహేంద్ర, బండి పద్మ, ఎడ్ల రవి,బండారి లత, జెల్లి మోహన్, తిప్పరి రాజు, సత్యనారాయణ, శ్రీనివాస్, రెడ్డి శ్రీనివాస్, సత్తయ్య, లక్ష్మినారాయణ, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్స్‌పై విద్యార్థులకు అవగాహన

**హయత్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** ప్రజల అమాయకత్వం, అవగాహన లోపాలు సైబర్ నేరస్తుల పాలిట వరంగా మారుతున్నాయని హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. హయత్‌నగర్‌లోని అభ్యాస ఉమెన్స్ కళాశాలలో పోలీసులు గురువారం సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ అప్రమత్తత, సాంకేతిక విషయాలపై అవగాహన పెంచుకుని సైబర్ నేరస్థుల వలలో పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ముఖ్యంగా పెట్టుబడులు పెట్టాలని, రుణాలుఇస్తామని, ఉద్యోగాలకు, బహుమతులకు ఎంపికయ్యారని, సోషల్ మీడియా, కస్టమర్ కేర్ నుంచి మాట్లాడుతున్నామని చెబుతూ ఓటీపీలు అడుగుతారని ఎట్టి పరిస్థితుల్లో ఓటీపీలు చెప్పరాదని వివరించారు.

## రైతుల సంక్షేమానికి కృషి : ఛైర్మన్

**మలక్‌పేట, జనవరి 5 ప్రభాతవార్త :** రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని మలక్‌పేట మహబూబ్‌మాన్షన్ ఛైర్మన్ అనితానాయక్ పేర్కొన్నారు. మలక్‌పేట మార్కెట్‌కు విచ్చేసిన ఎంపి బిబి పాటిల్‌కు పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువాతో సత్కరించారు. మార్కెట్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆమె పాటిల్‌కు వివరించారు. మార్కెట్ వచ్చే రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరతోపాటు క్యాంటిన్, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు విద్యానంద్, సల్మాన్‌ఖాన్, యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

**మల్కాజిగిరి, జనవరి 5 ప్రభాతవార్త :** గౌతమ్‌నగర్ డివిజన్ మల్లికార్జుననగర్‌లో 59 లక్షలతో విడి సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం గౌతమ్ నగర్ సంక్షేమ సంఘంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్‌తో కలిసి 10 మందికి పేద మహిళలకు కుట్టు మిషిన్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మహిళలకు జీవనోపాది నిమిత్తము కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని, పేదలకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో డీఈ లౌక్య, ఏఈ దివ్యజ్యోతి, రాముయాదవ్, కాలని అసోసియేషన్ సభ్యులు నాయకులు కార్యకర్తలు, రాముయాదవ్ గౌతమ్ నగర్ వెల్ఫేర్ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **వినాయక్‌నగర్ డివిజన్‌లో...** వినాయక్‌నగర్ డివిజన్ అంబేద్కర్‌నగర్, శివనగర్‌లో రూ. 90లక్షలతో నూతనంగా చేపట్టిన సీసీరోడ్డు పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీఇ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి, నాయకులు పిట్ల శ్రీనివాస్, జీఎన్‌వి సతీష్ కుమార్, గుండా నిరంజన్, ఉపేందర్‌రెడ్డి, ఫరీద్, ప్రభాకర్‌రెడ్డి, బాలక్రిష్ణగుప్త, సంతోష్, రాందాస్, భాస్కర్, పిట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: కార్పొరేటర్



కల్వర్టు పనులను పరిశీలిస్తున్న నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, జనవరి 5 ప్రభాతవార్త:** కాంట్రాక్టరు నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణా లోపాల కారణంగా కల్వర్టు నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి మండిపడ్డారు. హయత్‌నగర్ నుంచి మునుగనూర్ వెళ్లే దారిలో జీహెచ్ఎంసీ నిర్మిస్తున్న కల్వర్టు పనులు నిదానంగా సాగుతున్నాయి. గురువారం కార్పొరేటర్ అధికారులతో కలిసఇ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాన రోడ్డులోని కల్వర్టు పనులు ఆలస్యం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాధ్యమయినంత త్వరలో పనులు పూర్తయ్యేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈఈ దామోదర్, ఏఈ నరేంద్రతేజ, యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం చేయాలి : కటకం



సమావేశంలో పాల్గొన్న కటకం నర్సింగ్‌రావు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిజెపికి పూర్వ వైభవం తీసుకురావాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కటకం నర్సింగరావు పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ న్యూనాగోల్‌లో మహిళా మోర్చా జిల్లాఉపాధ్యక్షులు నందికొండ గీతారెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని ప్రధాని మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శబరి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, జనవరి 5 ప్రభాతవార్త :** బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్‌లోని శ్రీ త్రినేత్రాజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో అభయాంజనేయస్వామి కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు గురువారం ఇరుముడితో శబరి బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విచ్చేసి అయ్యప్ప పూజలు నిర్వహించి గురుస్వాములు కొత్త శ్రీధర్‌గౌడ్, ఉమేష్‌గౌడ్, సురేష్‌గౌడ్, నగేష్‌గౌడ్, పృథ్వీరాజ్, మల్లేష్‌యాదవ్‌లకు పూలమాలలు వేసి యాత్ర సుఖవంతంగా జరగాలని కోరుకున్నారు. ఈ సందర ్బంగా త్రినేత్రాంజనేయస్వామికి దాతలు విరాళంగా ఇచ్చిన 15 కిలోల వెండిని ఎమ్మెల్యే ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చింతల రవికుమార్, దేవేందర్, రాంబాబు, శ్రీకాంత్, చందు, నరేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : పవన్

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 5 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ ప్రజానివాస్ పేస్ 2లో నిర్మిస్తున్న నూతన డ్రైనేజ్ లైన్, ఎస్ఆర్ఎల్ కాలనీ బాక్స్ డ్రైనేజ్ పనులను గురువారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజ్ నిర్మాణం పనుల సమయంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్త తిరుమల్, సుందర్‌నారాయణ, మంచి రాజేష్, గట్టు మహేష్, శరణ్ పాల్గొన్నారు.